ఆకాశవాణి

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.06.2024 సమయం 1.10గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో రేపు సింగరేణి గనుల వేలం నిర్వహించనున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చెప్పారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు మంత్రివర్గ సమావేశం జరుగుతుంది.

3. యూజిసి నెట్ 2024ను రద్దు చేసింది.

4. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ఎమ్మెల్యేమహిపాల్ రెడ్డి నివాసాల్లో ఈడి సోదాలు నిర్వహిస్తోంది.

సింగరేణి-కిషన్ రెడ్డి

సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్రబొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం కోసం అప్పట్లో ఈ అంశాన్ని తెరమీదకు తెచ్చారని ఆయన అన్నారు. సింగరేణిసే కాదు...దేశంలోని ఏ బొగ్గు గనిని ప్రైవేటీకరించబోమని నిన్న డిల్లీలో విలేకరుల సమావేశంలో చెప్పారు. అత్యధిక వాటా రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నప్పుడు ప్రైవేటీకరణ ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. బొగ్గు గనులను నామినేషన్ పద్ధతిలో కాకుండా వేలం ద్వారానే కేటాయించాని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని, ఆ మేరకు పదో విడత వేలం రేపు హైదరాబాద్ లో జరుగుతుందని తెలిపారు. వేలం విధానం ద్వారా గనుల కేటాయింపు నచ్చని తెలంగాణ అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు , వేలంలో పాల్గొన వద్దని సింగరేణిని ఆదేశించారని కిషన్ రెడ్డి అన్నారు. అయితే ఈసారి వేలంలో పాల్గొనేందుకు ప్రస్తుత ప్రభుత్వం సముఖంగా ఉందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆ మేరకు తమ శాఖ పూర్వ మంత్రి ప్రహ్లాద్ జోషికి తెలిపారని చెప్పారు.

డెస్క్

కేబినెట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు సాయంత్రం మంత్రి వర్గ మండలి సమావేశం జరుగుతుంది. ఆగస్టు 15లోగా రైతు పంటల రుణ మాఫీ

చేస్తామన్నహామీ  అంశాన్ని ప్రధానంగా చర్చిస్తారని భావిస్తున్నారు.రుణ మాఫీకి సుమారు 30 వేల కోట్ల రూపాయలు అవసరమని   ఆర్థికశాఖ అంచనా వేసింది

డెస్క్

**UGC-NET**

**ఈ నెలలో జరిగిన యూజిసి నెట్ పరీక్షను ప్రభుత్వం రద్దు చేసింది. తిరిగి ఈ పరీక్ష ఎప్పుడు జరిగేది తర్వతా ప్రకటిస్తారు. పరీక్షలో అవకతవకలు జరిగినట్లు సైబర్ నేరాల సమన్వయ కేంద్రం చేసిన సూచన మేరకు పరీక్షను రద్దు చేసారు. ఈ అంశంపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపాలని సిబిఐని ప్రభుత్వం కోరింది.**

**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం**

**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద డివార్మింగ్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 లక్షల మందికి పైగా ఒకటి నుంచి 19 ఏళ్ళ మధ్య వయస్కులకు ఈ abondazole- డీవార్మింగ్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ఉదయం హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి హైదారాబాద్ రాజ్ భవన్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు ఈ సంద్రభంగా మంత్రులు డివార్మింగ్ మాత్రలు వేశారు. మట్టి ద్వారా సంక్రమించే వ్యాధులనుంచి రక్షణ కల్పించటంతో పాటు అనీమియా వంటి సమస్యల నుంచి ఉపశమనానికి ఈ మాత్రలు దోహదపడతాయి.**

**ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. పిల్లల శారీరక ఎదుగుదలకు సంబంధించి డీ వార్మింగ్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య వైద్యలను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు. ఆసుపత్రులకు ప్రజలే యజమానులన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 95 లక్షల ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి**

తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. హైదరాబాద్లో 11 లక్షల 77 వేల మంది విద్యార్థులకు ఈ మాత్రలను 27 వ తేదీ లోపు అందిస్తారని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలు వేసేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి చెప్పారు.

రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు గవర్నర్ ముఖ్యమంత్రి బుర్రా వెంకటేశం వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్ వి కర్ణన్ హైదరాబాద్ కలెక్టర్ అనుదిప్ దురశెట్టి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ

ఈ రోజు జాతీయ నులిపురుగులు నివారణ దినం పాటిస్తున్నారు. ఈ సందర్భంగా సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఎన్. అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ, ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు వయస్సు వారందరికి నులి పురుగు నివారణ మాత్రలు అందిస్తున్నట్లు తెలిపారు.

పీటీసీ.. రాజన్న సరిసిల్ల

వరంగల్ – నులిపురుగులు

వరంగల్ జిల్లాలో ఈరోజు 19 సంవత్సరాల లోపు వయస్సు వారికి మాత్రలు పంపిణీ చేస్తున్నారు. మాత్రలు వేసుకున్న వారికి ఏమైనా సమస్యలు, తలెత్తితే చికిత్స అందించేందుకు వైద్యాధికారులు, సంచార వైద్య సిబ్బంది సిద్ధంగా వున్నారని జిల్లా వైద్యారోగ్య శాఖాదికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు.

పిటిసి -వరంగల్

ప్రమాణ స్వీకారం

సికింద్రాబాద్ కంటోన్మెంటు నియోజక వర్గం నుంచీ ఉప ఎన్నికలో విజయం సాధించిన గణేశ్ శాసనసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనసభ స్పీకరు గడ్డం ప్రసాద్ కుమార్ తన కార్యాలయంలో లో ఆయనతో ప్రమాణం చేయించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర బాబు, హైదారాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి శాసనసభ కార్యదర్శి Dr నరసింహాచార్యులు హాజరయ్యారు MSL

యోగా దినోత్సవం:

ఆరోగ్య పరిరక్షణలో ప్రకృతి వైద్యం-యోగా రెండూ కీలక పాత్ర పోషిస్తాయని హైదరాబాద్ నేచర్ క్యూర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ Dr S భవానీ చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ, స్వావలంబన, స్వీయ క్రమశిక్షణ అందించటంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందనీ, ప్రకృతి సిద్ధ విధానాలతో సంపూర్ణ ఆరోగ్యాని యోగా దోహదం చేస్తుందనీ Dr భావానే పేర్కొన్నారు. (Soundbyte-Dr భవానీ) ఎం ఎస్ ఎల్

యోగా వనపర్తి

యోగాతోనే మానసిక శారీరక ప్రశాంతత సాధ్యమని వనపర్తిలోని మహిళా నిత్య యోగా సాధనం కేంద్రం నిర్వహకురాలు శోభావతి అన్నారు. ఆమె ఆకాశవాణితో మాట్లాడుతూ.. పిటిసి-వనపర్తి

యోగా- కామారెడ్డి

కామారెడ్డి లోని యోగా భవన్ లో రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ధర్మా నాయక్ తెలిపారు. కామారెడ్డి పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

పిటిసి- కామారెడ్డి

ఈడీ సోదాలు

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు బీఆర్ఎస్ శాసనభసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఎన్ ఫోర్సమెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పటాన్ చెరు లోని ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటిలోనూ ఈ వేకువ జామున 5 గంటల నుంచి ఏకకాలంలో సోదాలు చేపట్టారు. గతంలో లక్డారం గ్రామంలో గనుల వ్యవహారంలో స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఆ కేసు నేపథ్యంలోనే ఈడీ తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పీటీసీ...సంగారెడ్డి .

లోక్ అదాలత్

సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేకంగా లోక్ అదాలత్ నిర్వహంచనున్నట్లు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ తెలిపింది. మధ్యవర్తిత్వం

ద్వారి పరిష్కరించదగిన కేసులు గుర్తించి కక్షిదారులకు నోటీసులు పంపినట్లు సంస్థ సభ్య కార్యదర్శి సీహెచ్ పంచాక్షరి తెలిపారు. ఇరుపక్షాలు అంగీకరించి ఒప్పందానికి వస్తే. ఒప్పంద పత్రాన్ని అత్యున్నత న్యాయస్థానానికి పంపడం ద్వారా కేసు పరిష్కరిస్తామని చెప్పారు.

డెస్క్

వాతావరణం

రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మహబూబ్ నగర్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ,గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయన పేర్కొంది.

డెస్క్

కామారెడ్డి – రుణాలు

కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు సుమారు 6వేల 413 కోట్ల రూపాయలు రుణాలుగా అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. వార్షిక రుణ ప్రణాళిక లో 87.48 శాతం అంటే 5 వేల 610 కోట్ల రూపాయలు ప్రాధాన్యత రంగాలకు కేటాయించినట్లు జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరిస్తూ చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సుమారు 701 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

పిటిసి కామారెడ్డి

వరంగల్ – మాల్దీవులు

వరంగల్ లోమాల్దీవుల కమీషన్ మూడు రోజుల పర్యటన కొనసాగుతుంది. నగరంలో అమమలవుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య విధానాలను ఆ బృందం పరిశీలిస్తోంది. తాము అమలు చేస్తున్న పారిశుద్ధ్య విధానాలను నగర మేయర్ గుండు సుధారాణి ఆ బృందానికి వివరించారు. స్వచ్ఛ వరంగల్ లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు సుధారాణి ఆ బృందానికి తెలిపారు.

పిటిసి వరంగల్

భద్రాద్రి-బ్రేక్ దర్శనం

భద్రాద్రి శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో వచ్చే నెల 2వ తేదీ నుంచి బ్రేక్ దర్శన సదుపాయం అందుబాటులోకి వస్తుంది. ప్రతి రోజు ఉదయం 9 నుంచి తొమ్మిదిన్నర గంటల వరకు, రాత్రి ఏడు నుంచి ఏడున్నర గంటల వరకు 200 రూపాలయ రుసుంపై ఈ అవకాశం కల్పిస్తున్నట్లు దేవస్థానం ఈవో రమాదేవి చెప్పారు.అయితే విశేష ఉత్సవాలు, కార్యక్రమాల సందర్భాల్లో బ్రేక్ దర్శనం వాయిదా పడడమో, రద్దు కావడమో ఉంటుందని వివరించారు.

డెస్క్